www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

Published From : Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
గురువారం 19, జూన్, 2025 | పేజీలు :12

# బాబాయ్.. ఇది నిజమా?

## ఫోన్ ట్యాపింగ్‌పై షర్మిల సంచలన వ్యాఖ్యలు

## వైవీ సుబ్బారెడ్డే చెప్పారంటూ కామెంట్స్

## జగన్, కేసీఆర్‌పై ట్యాపింగ్ఆరోపణలు







**టీపీఎన్, అమరావతి :**

ఫోన్ట్యాపింగ్గురించిఅటుతెలంగాణలోరాజకీయంరగులుతోంది. అదేసమయంలోఇటుఏపీలోకూడాషర్మిలఇదేవిషయాన్నికదిపిమరింతహీట్పెంచారు. తనఫోన్నిఅప్పటితెలుగురాష్ట్రాలసీఎంలైనజగన్, కేసీఆర్కలిసిట్యాప్చేశారనిఆమెఆరోపించారు.ఈవిషయాన్నితనబాబాయ్వైవీసుబ్బారెడ్డేస్వయంగాతనకుచెప్పారని.. తమకుసంబంధించినఆడియోక్లిప్పును కూడావినిపించారంటూపెద్దబాంబేపేల్చారు. అన్నాచెల్లెళ్లతగవులోకిబాబాయ్నికూడాలాగారు. దీంతోఇప్పుడువైవీసుబ్బారెడ్డిఅయోమయంలోపడిపోయారు. అప్పట్లోజగన్, షర్మిలమధ్యఉన్నఆస్తితగాదాలనుతీర్చడానికివైవీసుబ్బారెడ్డేమధ్యవర్తిత్వంవహించారు. కానీ.. ఆపంచాయితీఎటూతేలకుండాపోయింది. అటుపైషర్మిలతెలంగాణలోదుకాణంసర్దేసితనపార్టీనికాంగ్రెస్లోకలిపేశారు. ఆతర్వాతఏపీపీసీసీఅధ్యక్షురాలిగావచ్చిజగన్నేటార్గెట్చేశారు. దీంతోజగన్మళ్లీవైవీసుబ్బారెడ్డినితెరపైకితెచ్చిషర్మిలచెప్పేవన్నీఅబద్దాలంటూప్రచారంచేశారు. దీంతోఅప్పటిపగకిషర్మిలఇప్పుడుప్రతీకారంతీర్చుకుంటున్నారు. వైవీసుబ్బారెడ్డికికూడాఫోన్ట్యాపింగ్వ్యవహారంముందుగానేతెలుసంటూఆయన్నికూడాఈకేసులోకిలాగారు. షర్మిలఆరోపణల్నివైవీకచ్చితంగాఖండిస్తారు. ఐతే..జగన్దగ్గరఆయనపరపతిపరిస్థితిఏంటనేదిమాత్రంప్రశ్నార్థకమే.అసలుఫోన్ట్యాపింగ్వ్యవహారంబయటకురాదనేధైర్యంతోనేసుబ్బారెడ్డినోరుజారారా..?లేకషర్మిలనుఅలర్ట్చేయడానికేచెప్పారా..?లేకఆమెనుబెదిరించడానికిఫీలర్వదిలారా..?ఏదేమైనాఇప్పుడుసుబ్బారెడ్డిఈకేసులోకచ్చితంగాఇరుక్కుంటారన్నదిమాత్రంఖాయంగాకనిపిస్తోంది. అంతకంటేముందుజగన్కుఆయనఏమనిసమాధానంఇస్తారు..?అన్నదిఆసక్తికరంగామారింది. అసలేలిక్కర్స్కామ్లోజగన్కుఅన్నివైపులనుంచిదారులుమూసుకుపోతున్నాయి. దీనికితోడుఇప్పుడుఫోన్ట్యాపింగ్కేసుకూడామెడకుచుట్టుకునేలాకనిపిస్తోంది. కూటమిఅధికారంలోవచ్చినతర్వాతఫోన్ట్యాపింగ్వ్యవహారాన్నితెరపైకితెచ్చింది. ఐతే.. ఎవరిపనుల్లోవారుబిజీగామారడంతో.. ఆకేసుఅలానేమరుగునపడిపోయింది. ఇప్పుడుషర్మిలఈవ్యవహారాన్నికదపడంతో.. ఈకేసుమళ్లీపట్టాలెక్కనుంది. దీంతోసుబ్బారెడ్డికిజగన్కాస్పీకడంఖాయం. ఐతే..క్లాస్పీకడంతోనేఆగుతారా..?లేకఇంకేమైనకఠినమైననిర్ణయాలుతీసుకుంటారా..?అన్నదితెలియాల్సిఉంది. గతఎన్నికల్లోతనఓటమికిషర్మిలకూడాపరోక్షంగాకారమయ్యారనిజగన్కుఆమెపైకోపముంది. ఇప్పుడుకుటుంబవ్యవహారాలనువీధికిలాగడంతో..ఆకోపంరెట్టింపైంది. మరోవైపుగతంలోకేసీఆర్జగన్ఒకరికొకరుఅన్నట్లుగాఉండేవారని, వారిద్దరూకలిసిచేసినజాయింట్ఆపరేషనేతనఫోన్ట్యాపింగ్అనిషర్మిలఆరోపించారు. అప్పట్లోతనఇంటికివచ్చితనట్యాపింగ్ఆడియోస్వయంగావినిపించినసుబ్బారెడ్డిఇప్పుడుఒప్పుకుంటారా..?లేదా..?అనేదిఅనుమానమేఅన్నారు. గతంలోజగన్తనపిల్లలఆస్తులుకాజేసేవిషయంలోనేసుబ్బారెడ్డితోఅబద్దాలుచెప్పించారన్నారు. గతంలోఉన్నపరిస్థితులనేపథ్యంలోఫోన్ట్యాపింగ్బయటపెట్టలేకపోయానన్నారు. ఫోన్ట్యాపింగ్విషయంలోవిచారణకుఎక్కడికిరమ్మనిచెప్పినవస్తాననిరేవంత్రెడ్డిప్రభుత్వానికిషర్మిలతెలిపారు. బైబిల్మీదప్రమాణంచేసిచెప్తున్నానని, ఫోన్ట్యాపింగ్చనిజమన్నారు. రేవంత్,చంద్రబాబుఫోన్ట్యాపింగ్విషయంలోవిచారణవేగవంతంచేయాలన్నారు.తానుగతంలోఈవ్యవహారంలోపోరాటంచేయలేకపోయానని..ఈసారిఏంతటిపోరాటానికైనాసిద్ధమనిషర్మిలప్రకటించారు. దీంతోఈకేసునుషర్మిలగట్టిగానేపట్టుకున్నట్లుతెలుస్తోంది. దీంతోఅటుజగన్ఇటువైవీసుబ్బారెడ్డిఇద్దరిపైరివెంజ్తీర్చుకోవచ్చనిషర్మిలప్లాన్చేస్తున్నట్లుతెలుస్తోంది. మరిఈవ్యవహారంనుంచిసుబ్బారెడ్డిబయటపడతారా..?జగన్కోపాగ్నినితట్టుకునినిలబడతారా..?అన్నదిచూడాలి.



# చంద్రబాబుకు కలిసొస్తున్న కాలం!

**టీపీఎన్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడురాజకీయప్రయాణంమరోసారిశుభసూచకంగామారింది. 2024 సాధారణఎన్నికల్లోటీడీపీనేతృత్వంలోనికూటమిభారీమెజారిటీతోగెలవడం, ఆతర్వాతకేంద్రంలోఎన్డీయేప్రభుత్వానికిటీడీపీమద్దతుకీలకంగామారడంఆయనరాజకీయభవితవ్యాన్నిమరింతబలపరిచాయి.ప్రధానినరేంద్రమోదీకూడాఈసారిచంద్రబాబుకుఅత్యంతప్రాధాన్యతఇస్తున్నారు. అమరావతి, పోలవరంవంటికీలకప్రాజెక్టులపైకేంద్రంతగినమద్దతునుఅందిస్తోంది. అభివృద్ధికిపట్టంకట్టినబాబు, ఈఅవకాశాన్నిపటిష్టంగావినియోగించుకుంటూ, రాష్ట్రపునర్నిర్మాణదిశగాదూసుకెళ్తున్నారు. 2029 లక్ష్యంగావ్యూహాత్మకఅడుగులుఇప్పుడుబాబుదృష్టిపూర్తిగా 2029 ఎన్నికలపైఉంది. ఆఎన్నికల్లోనూవిజయాన్నిసాధిస్తే, వైఎస్సార్కాంగ్రెస్పార్టీకిరాష్ట్రరాజకీయాల్లోస్థానంఉండకపోవచ్చన్ననమ్మకంఆయనకుఉంది. అదేలక్ష్యంతోవ్యూహాత్మకంగాఎత్తులువేస్తున్నారు. అధికారాన్నిమరింతబలపర్చేందుకుఅవసరమైననిర్ణయాలుతీసుకుంటున్నారు.

**అసెంబ్లీసీట్లపెంపు – బాబుకుమరోబలమైనఆయుధం..?**

ఇలాంటిసమయంలో, ఏపీలోఅసెంబ్లీసీట్లపెంపుఅంశంమళ్లీచర్చకువస్తోంది. రాష్ట్రవిభజనచట్టంలోనేఏపీఅసెంబ్లీసీట్లు 175 నుండి 225కిపెంచాలన్నప్రతిపాదనఉంది. ఇదేవిధంగాతెలంగాణాలో 119 నుండి 154కిపెంచేప్రస్తావనఉంది. అయితేగతంలోఇదిఅమలులోకిరాలేదు. బాబు 2014-2019 మధ్యకాలంలోఈఅంశంపైఒత్తిడిచేసినా..ఫలితంరాలేదు. జగన్ప్రభుత్వంలోనూఇదేపరిస్థితి. కానీఇప్పుడుబాబుఅధికారంలోఉన్నందున, ఈప్రతిపాదననుఅమలుచేసేఅవకాశాలుగణనీయంగాకనిపిస్తున్నాయి. కొత్తగావచ్చేసీట్లతోఆశావహులకిన్యాయంచేసేఅవకాశంలభిస్తుంది.

**కూటమికిలాభం – త్యాగపురుషులకుఆశ**

2024 ఎన్నికల్లోకూటమితరఫునపోటీచేయలేకపోయినఅనేకమందిఆశావహులు, సీట్లపెంపుతోఅవకాశాలకోసంఎదురుచూస్తున్నారు. కొత్తగావచ్చేసీట్లలోవారికిప్రాతినిధ్యంకల్పించడంద్వారాపార్టీఅంతర్గతంగాసమతుల్యతసాధించవచ్చు. ఇదికూటమికిమరోసారిఅధికారంలభించేఅవకాశాన్నిపెంచుతుంది.

**జనాభాగణనతోసీట్లపునర్విభజన**

తాజాగావిడుదలైనజనాభాగణననోటిఫికేషన్ప్రకారం, 2027 మార్చినాటికిదేశవ్యాప్తంగాగణనపూర్తవుతుంది. ఆడేటానుఆధారంగాచేసుకుని, ఎన్నికలసంఘంపార్లమెంట్మరియుఅసెంబ్లీసీట్లపునర్విభజనప్రక్రియనుప్రారంభించనుంది. దీనివల్లఏపీలోసీట్లసంఖ్యపెరిగేఅవకాశంఖచ్చితంగాఉంది.



# ఉత్కంఠగా జగన్ పల్నాడు పర్యటన

**మూడేళ్లలో అధికారంలోకి వస్తామన్న జగన్**

- కమ్మకులస్తులు చంద్రబాబుకు ఊడిగం చేయాలా
- జగన్ పర్యటనలో ఇద్దరు వైసీపీ కార్యకర్తలుమృతి

మరోమూడేళ్లలోవైసీపీఅధికారంలోకివస్తుందని..అప్పుడుతమనువేధించినపోలీసుఅధికారులకుసినిమాచూపిస్తామనివైసీపీఅధినేత, మాజీముఖ్యమంత్రివైఎస్జగన్మోహన్రెడ్డివార్నింగ్ఇచ్చారు. పల్నాడుజిల్లాసత్తెనపల్లిమండలంరెంటిపాళ్లగ్రామంలోనాగమల్లేశ్వరరావుఅనేవైసీపీనాయకుడివిగ్రహాన్నిజగన్ఆవిష్కరించారు. అనంతరంమీడియాతోమాట్లాడుతూ..చంద్రబాబుపైతీవ్రస్థాయిలోవిరుచుకుపడ్డారు. రాష్ట్రంలోదారుణపరిస్థితులుఉన్నాయని.. పోలీసులవేధింపులకారణంగానేనాగమల్లేశ్వరరావుఆత్మహత్యచేసుకున్నాడనిజగన్ఆవేదనవ్యక్తంచేశారు. సత్తెనపల్లినియోజకవర్గంలోలక్ష్మీనారాయణఅనేవైసీపీకార్యకర్తకూడాపోలీసులవేధింపులకారణంగాఆత్మహత్యకుయత్నించినట్లుజగన్ఆవేదనవ్యక్తంచేశారు. డీఎస్పీహనుమంతరావుకులంపేరుతోదూషించారన్నారు. కమ్మకులస్తులేమైనాచంద్రబాబుకుఊడిగంచేయడానికిపుట్టారాఅనిఘాటువ్యాఖ్యలుచేశారు. వైసీపీకిచెందినకమ్మకులస్తులుకొడాలినాని, వంశీ, దేవినేనిఅవినాష్, తలశిలరఘురాం, బ్రహ్మనాయుడు, అబ్బయ్యచౌదరిపైతప్పుడుకేసులతోవేధిస్తున్నారనిజగన్ఆరోపించారు. చంద్రబాబుఎల్లకాలంఅధికారంలోఉండరనేవిషయాన్నిగుర్తుపెట్టుకోవాలనిజగన్వార్నింగ్ఇచ్చారు. నాగమల్లేశ్వరరావుకుటుంబాన్నిపరామర్శించేందుకువెళ్లినజగన్...పోలీసుఆంక్షలనుఏమాత్రంపట్టించుకోలేదు. ఫలితంగాజగన్పరామర్శలోఆపార్టీకిచెందినఇద్దరుకార్యకర్తలనిండుప్రాణాలుగాలిలోకలిసిపోయాయి. జగన్గతంలోచేపట్టినపర్యటనలనుదృష్టిలోపెట్టుకునిపల్నాడుజిల్లాపోలీసులురెంటపాళ్లపర్యటనకుఅనుమతిఇవ్వలేదు. అయితేపదేపదేవినతులురావడంతోఆంక్షలతోకూడినఅనుమతులుఇచ్చారు. జగన్ఎస్కార్ట్వాహనాలకుఅదనంగాఓమూడువాహనాలు, వందమందితోజగన్రెంటపాళ్లలోపర్యటించేందుకుపోలీసులుఅనుమతించారు. అయితేపోలీసులఆంక్షలుజగన్టూర్లోఉక్కడాకనిపించలేదు. ఈక్రమంలోనేఇద్దరువ్యక్తులుదుర్మరణంపాలయ్యారు. ఏటుకూరుబైపాస్వద్దజగన్కాన్వాయ్వేగంగాదూసుకెళ్లింది. ఈక్రమంలోసింగయ్యఅనేవృద్ధుడినిఆకాన్వాయ్ఢీకొట్టింది. దీంతోతీవ్రంగాగాయపడ్డఆయననుహుటాహుటీనఆసుపత్రికితరలించగాచికిత్సపొందుతూనేఆయనమరణించారు. సత్తెనపల్లిగడియారంస్తంభంవద్దభారీఎత్తునతోపులాటచోటుచేసుకుంది. ఈక్రమంలోవైసీపీకార్యకర్తజయవర్ధన్రెడ్డిసొమ్మసిల్లిపడిపోయాడు. దీంతోఆయననుహుటాహుటీనఆసుపత్రికితరలించగా...అప్పటికేఆయనమరణించినట్లువైద్యులునిర్ధారించారు. జగన్వల్లపార్టీకేచెందినఇద్దరుకార్యకర్తలుప్రాణాలుకోల్పోయారు.



# పొగాకుకొనుగోళ్లపై చంద్రబాబుఆదేశాలు

- హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగంపెంచండి
- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి
- రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తులకొనుగోలుజరగాలి
- పంటవివరాలు, పర్యవేక్షణకు సాంకేతిక తవినియోగించండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగానిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్విధానాలుఅమలు

అమరావతి: పొగాకు, మామిడితదితరపంటఉత్పత్తులకుసంబంధించినెలకొన్నప్రత్యేకపరిస్థితులదృష్ట్యారైతులకుఅండగానిలవాల్సినఅవసరంఉందనిముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుఅన్నారు. పంటఉత్పత్తులనువాణిజ్యకోణంలోనేచూడాలని, వీలైనంతమెరుగైనధరవచ్చేలాచర్యలుతీసుకోవాలనిఅధికారులకుసూచించారు. సచివాలయంలోమామిడి, పొగాకు, కోకోపంటలమద్ధతుధరతోపాటువివిధఅంశాలపైముఖ్యమంత్రిసమీక్షించారు. ఈ ఏడాదిహెచ్డీబర్లీపొగాకు 80 మిలియన్కేజీలమేరఉత్పత్తివచ్చిందనిసమీక్షలోఅధికారులుముఖ్యమంత్రికివివరించారు. ఇప్పటివరకూ 27 మిలియన్కేజీలమేరవిక్రయాలుజరిగినట్టుఅధికారులుతెలిపారు. మిగిలిన 53 మిలియన్కేజీలహెచ్డీబర్లిపొగాకునుత్వరగాకొనుగోలుచేయాలనిముఖ్యమంత్రిఆదేశించారు. ఇందులో 33 మిలియన్కేజీలపొగాకును 24 కంపెనీలద్వారాకొనుగోలుచేసేలాచర్యలుతీసుకున్నట్టుఅధికారులువివరించారు. మరో 20 మిలియన్కేజీలమేరపొగాకునుఏపీమార్క్ఫెడ్ద్వారాకొనుగోలుకుఏర్పాట్లుచేసినట్టుసీఎంకుఅధికారులుతెలిపారు. బాపట్ల 3, గుంటూరు 2, పల్నాడు 1, ప్రకాశం 1 కొనుగోలుకేంద్రాలుద్వారాపొగాకుకొనుగోలుకేంద్రాలుప్రారంభించామని..వీటిద్వారాకొనుగోళ్లుముమ్మరంచేస్తామనిఅధికారులుసీఎందృష్టికితెచ్చారు. కొనుగోళ్లకేంద్రాలవివరాలను, సంబంధితసమాచారాన్నిప్రతిపొగాకురైతుకుఅందివ్వాలనిసీఎంఆదేశించారు. ఎగుమతులుపెంచేందుకుఅత్యుత్తమగ్రేడింగ్విధానాలుఅమలుపామ్ఆ యిల్పై సుంకంతగ్గింపు, మ్యాంగోపల్ప్పైజీఎస్టీని 12 శాతంనుంచి 5 శాతానికితగ్గించేఅంశంపైఇప్పటికేకేంద్రంతోమాట్లాడినట్లుముఖ్యమంత్రిచంద్రబాబుస్పష్టంచేశారు. దీనిపైఅధికారులుసంబంధితకేంద్రప్రభుత్వశాఖలతోసమన్వయంచేసుకోవాలనిసూచించారు. మామిడిపంటకుసంబంధించిపంటప్రణాళికపైరైతులకుఎప్పటికప్పుడుఅవగాహనకల్పించాలనిఅధికారులకుసీఎంసూచించారు. పండించినపంటకుసరైనధరదక్కాలంటే.. ఆ పంటకుమార్కెట్టులోఎలాంటిడిమాండ్ఉందనేసమాచారంరైతులకుఉండాల్సినఅవసరంఉందన్నారు. ప్రస్తుతంమామిడికిఒక్కోకిలోకు రూ.4 చొప్పునఅదనంగామద్ధతుధరఇస్తున్నామని..ప్రాసెసింగ్యూనిట్లు రూ.8కి తగ్గకుండాకొనుగోలుచేసేలాచూడాలనిఅధికారులకుసూచించారు. రైతులకునష్టంరాకుండాప్రభుత్వంఆదుకుంటుందనిముఖ్యమంత్రిస్పష్టంచేశారు. మరోవైపు ఈ ఏడాదిలోకోకో 12 వేలమెట్రిక్టన్నులమేరఉత్పత్తివచ్చిందనిఅధికారులుసీఎంకువివరించారు. ఇప్పటికే 10 వేలమెట్రిక్టన్నులమేరవిక్రయంకూడాజరిగినట్టుతెలిపారు. ప్రతిరోజూ 80 నుంచి 100 మెట్రిక్టన్నులమేరకొనుగోలుచేస్తున్నట్టుతెలిపారు. జూలైమొదటివారానికిమిగిలినఉత్పత్తినికూడాకొనుగోలుచేయాలనిముఖ్యమంత్రిఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగాపండ్లకుసంబంధించిప్రాసెసింగ్యూనిట్లుమరిన్నిఏర్పాటుచేసేందుకుఅవసరమైనకార్యాచరణప్రణాళికనురూపొందించాలనిముఖ్యమంత్రిచంద్రబాబుఆదేశించారు. అంతర్జాతీయమార్కెట్కుఅవసరమైనట్టుగాఎగుమతులుపెంచేందుకుఅత్యుత్తమగ్రేడింగ్విధానాలనుఅమలుచేయాల్సిందిగాసీఎంసూచించారు. ఈ సమావేశంలోవ్యవసాయశాఖమంత్రిఅచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యానశాఖలఉన్నతాధికారులుపాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశంజిల్లాలకలెక్టర్లువీడియోకాన్ఫరెన్స్ద్వారాసమీక్షలోపాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రినారాలోకేష్

- బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగాఉంటానని హామీ
- ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చినమంత్రిలోకేష్
- బాలకోటిరెడ్డి సతీమణికి నెలనెలా ఆర్థికసాయం

**అమరావతి:**

కార్యకర్తే అధినేత అనేమాటనుశిరసావహిస్తూఆపదవేళవారికిఅన్నివిధాలఅండగానిలుస్తున్నారువిద్య, ఐటీశాఖలమంత్రినారాలోకేష్. గతప్రభుత్వపాలనలోవైసీపీరౌడీమూకలదాడిలోదారుణహత్యకుగురైనపల్నాడుజిల్లారొంపిచర్లమండలటీడీపీఅధ్యక్షుడు, మాజీఎంపీపీవెన్నాబాలకోటిరెడ్డికుటుంబానికిజీవితాంతంఅండగాఉంటాననేహామీనివిద్య, ఐటీశాఖలమంత్రినారాలోకేష్నిలబెట్టుకున్నారు. దివంగతవెన్నాబాలకోటిరెడ్డిఇంటిపైతీసుకున్నరుణాన్నిమంత్రిలోకేష్తీర్చారు. ఆయనసతీమణివెన్నానాగేంద్రమ్మకునెలనెలాఆర్థికసాయంఅందజేస్తూఇంటికిపెద్దకొడుకులాఅండగానిలిచారు. పార్టీకార్యకర్తల బాధ్యతతీసుకున్న మంత్రి లోకేష్అలవాల గ్రామానికిచెందినవెన్నాబాలకోటిరెడ్డినాలుగుదశాబ్దాలపాటుటీడీపీకోసంపనిచేశారు. వైసీపీప్రభుత్వంలోనరసరావుపేటఇంట్లోనిద్రిస్తున్నబలాకోటిరెడ్డినిప్రత్యర్థులుతుపాకీతోకాల్చిచంపారు. హత్యకుఆరునెలలముందుకూడాకత్తులతోదాడిచేశారు. బాలకోటిరెడ్డినిమాజీఎమ్మెల్యేగోపిరెడ్డిశ్రీనివాసరెడ్డిహత్యచేయించినట్లుఅప్పట్లోటీడీపీనేతలుఆరోపించారు. కూటమిప్రభుత్వంవచ్చినతర్వాతగతనెల 21వతేదీనబాలకోటిరెడ్డికుటుంబసభ్యులనుఉండవల్లినివాసానికిపిలుపించుకున్నమంత్రిలోకేష్.. వారిసమస్యలుఅడిగితెలుసుకున్నారు. ఆర్థికంగాచాలానష్టపోయామని, తామునివసిస్తున్నఇల్లుతాకట్టులోఉందనిమంత్రిదృష్టికితీసుకువచ్చారు. దీంతోవెన్నాబాలకోటిరెడ్డికుటుంబానికిపెద్దకొడుకులాజీవితాంతంఅండగాఉంటాననిభరోసాఇచ్చారు.

# ఏపీకొత్తరక్షణవిధానం!

- రూ.30 వేల కోట్ల పెట్టుబడే లక్ష్యం
- ప్రభుత్వం 15,000 ఎకరాల భూసేకరణ ప్రణాళిక
- నాలుగు రక్షణ పారిశ్రామిక నోడ్లఏర్పాటు
- లేపాక్షి మరియు ఒరవాకల్ మధ్య ప్రధాననోడ్

**టీపీఎన్కరస్పాండెంట్ | ఆంధ్రప్రదేశ్ :**



ఆంధ్రప్రదేశ్ప్రభుత్వంరక్షణతయారీరంగంలో 30,000 కోట్లరూపాయలపెట్టుబడులనుఆకర్షించేలక్ష్యంతోకొత్తరక్షణవిధానాన్నిఆవిష్కరించనుంది. ఈచొరవలోభాగంగా, రక్షణఉత్పత్తులకుసంబంధించినపెద్దఎత్తునపారిశ్రామికఅభివృద్ధినిసులభతరంచేయడానికిరాష్ట్రంసుమారు 15,000 ఎకరాలభూమినిసేకరించేందుకుసిద్ధమవుతోంది. అధికారులువెల్లడించినవివరాలప్రకారం, కొత్తవిధానంరాష్ట్రవ్యాప్తంగానాలుగురక్షణపారిశ్రామికనోడ్లనుఏర్పాటుచేయడానికిసమగ్రమార్గదర్శకాలనుకలిగిఉంది. వీటిలో, అనంతపురంజిల్లాలోనిలేపాక్షిమరియుకర్నూలుజిల్లాలోనిఒరవాకల్మధ్యఒకప్రధానరక్షణనోడ్నుఅభివృద్ధిచేయాలనిప్రణాళికవేయబడింది, ఇదిజాతీయరహదారివెంబడిఉన్నవ్యూహాత్మకస్థానాన్నిసద్వినియోగంచేసుకోనుంది. ఈకారిడార్రక్షణసంబంధితపరిశ్రమలుమరియుసంబంధితతయారీయూనిట్లకుకేంద్రహబ్గామారనుంది. తక్షణభూసేకరణకోసంగుర్తించినప్రధానస్థానాల్లోప్రకాశంజిల్లాలోనిదొనకొండఒకటి. ఆసక్తిఉన్నపారిశ్రామికసంస్థలకుసకాలంలోకేటాయింపుజరిగేలాప్రభుత్వంఈప్రక్రియనువేగవంతంచేయాలనిలక్ష్యంగాపెట్టుకుంది. ఈనిర్ణయంపారిశ్రామికఅభివృద్ధినిఉద్యోగసృష్టి, సాంకేతికబదిలీ, మరియువెనుకబడినప్రాంతాల్లోఆర్థికవృద్ధితోకలపాలనేరాష్ట్రంయొక్కవిస్తృతవ్యూహాన్నిప్రతిబింబిస్తుంది. రాబోయేరక్షణవిధానంపరిశ్రమలకుఅనుకూలమైనప్రోత్సాహకాలు, వేగవంతమైనక్లియరెన్స్ప్రక్రియలు, మరియుమౌలికసదుపాయాలమద్దతునుఅందించడంద్వారాఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆయుధాలు, మరియుసహాయకసేవలలోప్రముఖకంపెనీలనుఆకర్షించనుందనిఅధికారులుతెలిపారు. ఈవిధానంతో, ఆంధ్రప్రదేశ్దేశంలోవేగంగాఅభివృద్ధిచెందుతున్నరక్షణతయారీఇకోసిస్టమ్లోకీలకపాత్రధారిగాస్థానంసంపాదించాలనిలక్ష్యంగాపెట్టుకుంది, ఇదికేంద్రంయొక్క 'ఆత్మనిర్భర్భారత్' (స్వయంసమృద్ధభారతదేశం) రక్షణరంగదృష్టికిఅనుగుణంగాఉంది.



## కుప్పం బాధిత మహిళ కుటీడీపీఅండ

కుప్పంలోమహిళపైజరిగినఅమానవీయఘటననుటీడీపీనేతలుతీవ్రంగాఖండించారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుఆదేశాలమేరకుబాధితమహిళకుటుంబానికిటీడీపీనేతలుఆర్థికంగాఅండగానిలిచారు. బాధితురాలికిరూ.5 లక్షలఆర్థికసహాయం, 50 సెంట్లభూమి, పూర్తిపోలీస్రక్షణకల్పించినట్లుతెలిపారు. ఈసహాయాన్నికడాప్రాజెక్ట్డైరెక్టర్వికాస్మర్మత్గారుస్వయంగాకడాకార్యాలయంలోఅందజేశారు. అలాగే, బాధితురాలిముగ్గురుపిల్లలవిద్యకుఅవసరమైనఅన్నిరకాలసౌకర్యాలు, సహాయాన్నిప్రభుత్వంసమకూర్చుతుందనిహామీఇచ్చారు. ఈకార్యక్రమానికిఏపీఎస్ఆర్టీసీరీజనల్ఛైర్మన్మునిరత్నం, డా. సురేష్బాబు, ఇతరప్రముఖులుహాజరయ్యారు.



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

- నెల్లూరు రూరల్ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి
- ఒక్కరోజే 14 పార్కులకు శంకుస్థాపన
- కబ్జాదారులకు ఎమ్మెల్యే హెచ్చరిక

**నెల్లూరు :**

రాజకీయాలకు అతీతంగాఅభివృద్ధిపనులను చేపడుతున్నట్లు నెల్లూరురూరల్ఎమ్మెల్యేకోటంరెడ్డి శ్రీధర్రెడ్డి అన్నారు. నెల్లూరురూరల్లో 14 చోట్లపార్కు లఅభివృద్ధికి బుధవారం ఒక్కరోజేకోటంరెడ్డిశంకుస్థాపనచేపట్టారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ..నెల్లూరు రూరల్నియోజకవర్గంలోచంద్రన్నపార్కులబాట 29 పార్కులఅభివృద్ధికి 7 కోట్లరూపాయలువిడుదలచేసినట్లుతెలిపారు.నెల్లూరురూరల్నియోజకవర్గంలోప్రభుత్వఆస్థులనుకబ్జాచేయాలనుకుంటేతాటతీస్తామంటూహెచ్చరించారు. నెల్లూరు రూరల్నియోజకవర్గపరిధిలోని 18, 19, 20డివిజన్లలో 14 పార్కులకుస్థానికప్రజలతోకలసిశంకుస్థాపనకార్యక్రమాలలోఎమ్మెల్యేపాల్గొన్నారు. రూ.150 కోట్లువిలువచేసేపార్కుస్థలాలను కబ్జాదారులకుచెందకుండాచేశామన్నారు. ప్రజలఆస్థిని, ప్రభుత్వఆస్థినికాపాడామన్నారు. ఎన్నికలులేనివేళరాజకీయపార్టీలకుఅతీతంగాప్రజాసమస్యలపరిష్కారంకోసంఅభివృద్ధేఅజెండాగాముందుకుసాగుతామన్నారు. నెల్లూరురూరల్నియోజకవర్గంలోముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుఆశీస్సులతోఎప్పుడూజరగనిఅభివృద్ధిప్రజలసహకారంతోజరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలోక్లస్టర్ఇంచార్జ్, కార్పొరేటర్లు, డివిజన్అధ్యక్షులు, తెలుగుదేశంపార్టీనాయకులు, కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ!

**న్యూఢిల్లీ :**

జూలై 5నఏపీలోనిర్వహించేమెగాపేరెంట్స్ టీచర్మీటింగ్కికేంద్రవిద్యాశాఖమంత్రిధర్మేంద్రప్రధాన్ను మంత్రిలోకేష్ఆహ్వానించారు. న్యూఢిల్లీలోనిఆయననివాసంలోనిర్వహించినసమావేశంలో..లోకేష్అడిగినవెంటనే ఆగస్టులోవిద్యాశాఖమంత్రులకాంక్లేవ్ఏర్పాటుకుఆంధ్రప్రదేశ్కుఅవకాశంకల్పించిన ధర్మేంద్రప్రధాన్కుఎంపీకేశినేనిశివనాథ్ధన్యవాదాలుతెలిపారు.ఈకార్యక్రమంలోకేంద్ర మంత్రిపెమ్మసానిచంద్రశేఖర్, ఎంపీలుశబరి, సానాసతీష్, లావుకృష్ణదేవరాయలు, మాగుంటశ్రీనివాసులరెడ్డి, బస్తిపాటినాగరాజుతోపాటుకేంద్ర, రాష్ట్రవిద్యాశాఖఅధికారులుపాల్గొన్నారు.



# రాజధాని అమరావతికి కేంద్రం సాయం

- ధన్యవాదాలు తెలిపిన బీజేపీ కార్యదర్శి దయాకర్రెడ్డి

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్రాజధానినిర్మాణానికికేంద్రంఅన్నివిధాలుగాఅండగాఉంటుందనిబీజేపీరాష్ట్రప్రధానకార్యదర్శిసన్నారెడ్డిదయాకర్రెడ్డితెలిపారు. అమరావతినిర్మాణంవిషయంలోప్రధానినరేంద్రమోడీ ఎంతోఔదార్యాన్నిచూపుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లోనికేంద్రప్రభుత్వంఉద్యోగుల నివాసభవనాలకోసంకేంద్రప్రభుత్వంనిధులుమంజూరుచేసిందనిగుర్తుచేశారు. కామన్సెంట్రల్సెక్రటేరియట్..సీసీఎస్ప్రాజెక్టుకుకేంద్రప్రభుత్వంరూ. 2,787 కోట్లనుమంజూరుచేసిందన్నారు. ఇందులోనివాసభవనాలకోసంరూ.1,329 కోట్లు, కామన్సెంట్రల్సెక్రటేరియట్భవనం నిర్మాణానికిరూ.1,458 కోట్లుకేటాయించడంపైదయాకర్రెడ్డిహర్షంవ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్రాష్ట్రానికికేంద్రంఅన్నివిధాలుగాఅండగాఉంటుందన్నారుదయాకర్రెడ్డి.





# వైసీపీ మునిగిపోయే నావా

- వైఎస్ జగన్‌పై మంత్రి గొట్టిపాటి విమర్శలు

**అమరావతి:**

వైఎస్జగన్స్వార్థరాజకీయాలకుఒకనిండుప్రాణంబలైందనిమంత్రిగొట్టిపాటిరవికుమార్విమర్శించారు. సత్తెనపల్లినియోజకవర్గంలోజగన్పర్యటనపైపల్నాడుజిల్లాఇంచార్జ్మంత్రిగొట్టిపాటిఘాటువ్యాఖ్యలుచేశారు. వైసీపీమునిగిపోతున్ననావఅనిఅభివర్ణించారు. జగన్విమోసపూరితవాగ్దానాలవల్లేకార్యకర్తలుఆత్మహత్యలుచేసుకున్నారనిఎద్దేవాచేశారు. ఖాళీఅవుతున్నపార్టీనికాపాడుకునేందుకువైసీపీనేతలుడ్రామాఆడుతున్నారన్నారు. తాడేపల్లిప్యాలెస్లోకూర్చునివైనాట్ 175 అంటూజగన్చేసినవ్యాఖ్యలనునమ్మికార్యకర్తలుబెట్టింగ్పెట్టిమోసపోయారన్నారు. జగన్మాటలునమ్మినాగమల్లేశ్వరరావులాంటివాళ్లుమోసపోయారన్నారు. కేవలంరాజకీయస్వార్థంకోసమేఏడాదితర్వాతపరామర్శపేరుతోడ్రామాలువేస్తున్నట్లువిమర్శించారు. అధికారంలోఉన్నప్పుడుతాడేపల్లిప్యాలెస్దాటనిజగన్కుఇప్పుడుపరామర్శలుగుర్తుకువచ్చాయాఅనినిలదీశారు. జగన్చెప్పేమాటలునమ్మిమరోసారిమోసపోవటానికిప్రజలుసిద్ధంగాలేరనిమంత్రిగొట్టిపాటిరవికుమార్విమర్శించారు.

# ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు చంద్రబాబు అండ

- విద్యార్థులతో ఏపీ మంత్రి సవిత మాటా మంత్రి

**విజయనగరం:**

లక్కవరపుకోటమండలంజమ్మాదేవిపేటలోనిమహాత్మజ్యోతిబాపూలేవెనుకబడినతరగతులసంక్షేమగురుకులపాఠశాలనుబీసీసంక్షేమశాఖమంత్రిఎస్.సవితసందర్శించారు. పాఠశాలలోవిద్యార్థులకుసర్వేపల్లిరాధాకృష్ణకిట్స్పంపిణీచేశారు. ప్రతిఇంట్లోఎంతమందిపిల్లలుంటేఅంతమందికితల్లికివందనంపథకంకిందరూ.15 వేలుఇచ్చినఘనతకూటమిప్రభుత్వానిదేఅన్నారుమంత్రి. పాఠశాలఆవరణలోమొక్కలునాటారు. భావితరాలకువారసత్వసంపదగాపర్యావరణాన్నిపరిరక్షించుకోవాల్సినబాధ్యతఅందరిపైఉందన్నారు.

ఎమ్మెల్యేకోళ్లలలితకుమారిమాట్లాడుతూ..బడుగుబలహీనవర్గాలకుచెందినవిద్యార్థులుకార్పొరేట్స్కూల్కిధీటుగాచదువుకోవాలన్నదేఎన్టీఆర్లక్ష్యమన్నారు. పాఠశాలలోకల్పిస్తున్నమౌలికవసతులు, ఇతరసదుపాయాలగురించిస్వయంగావిద్యార్థులనుఅడిగివివరాలుతెలుసుకున్నారు. ఈకార్యక్రమంలోకొత్తవలసమార్కెట్కమిటీచైర్మన్చొక్కాకులమల్లునాయుడు, జెడ్పిటిసికరేడ్లఈశ్వరరావు, చింతలపాలెంసర్పంచ్మాకెననవీన్పాత్రుడు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుతదితరులుపాల్గొన్నారు.



# ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్

- ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం
- ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్ కళ్యాణ్
- రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి 'పవన్' కృతజ్ఞతలు






అమరావతి : జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ ' వేదికగా బుధవారం తన అభిప్రాయాలను పంచుకున్నారు.ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర్ణయంతో సరైన పరిష్కారం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిదర్శనమని పవన్ కొనియాడారు. కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ స్పందించారు



## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ

నాయుడుపేట, జూన్ 18: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యంపై దృష్టిసారిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నాయుడుపేటలో అధికారులు ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతో కలిసి ఆమె యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం MLA మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించాలన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం బాగా మెరుగవుతుందని, మానసిక శాంతి కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, నాయకులు 786 రఫీ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దశలవారీగా ప్రజా సమస్యలకు మోక్షం : ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు : భవిష్యత్ ప్రణాళికతో దశలవారీగా ప్రజా సమస్యలకు మోక్షం కల్పిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. స్థానిక ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల స్వీకార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సుస్థిరపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీంతో దశలవారీగా అనేక ప్రజా సమస్యలకు సైతం మోక్షం లభించిందన్నారు. రానున్న కాలంలో పూర్తిస్థాయిలో ఏలూరు నగరంలోని పాతుకుపోయిన సమస్యలన్నింటికీ పరిష్కారం చేస్తాని స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రజా సమస్యల వినతులను స్వకరించారి. ఆయా సమస్యలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి పలువురు చిన్నారులకు నోటుపుస్తకాలను అందించారు. అలాగే ఒక దివ్యాంగునికి ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి జూన్ 18 : శ్రీకాళహస్తి పట్టణం వాయులింగేశ్వరునీ సన్నిధిలో రాయలవారి గాలిగోపురం వద్ద నిర్వహించిన యోగ సాధనలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాపి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా తరలివచ్చిన ప్రజలు, అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులతో కలసి ఆసనాలు వేశారు. " ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవుతాయి. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లే. ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచరిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం" అని సుధీర్‌రెడ్డి చెప్పారు. అలాగే ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

# ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తాం : మంత్రి నాదెండ్ల మనోహర్

- ఈ ఏడాది జిల్లాలో 15వేల హెక్టార్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్
- ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకారం
- జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనిటరింగ్ కమిటీ ఏర్పాటు..

**ఏలూరు/పెదవేగి, జూన్, 18:**



ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిధ్యీకరణ ఆయిల్ పామ్ లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్ లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీర్ఘంగా ఆయిల్ ఫామ్ పంటసాగుపై సమీక్షించడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్థానం నుంచి 3 వ స్థానంకు తీసుకు వెళ్లేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిడిపి పెరిగేందుకు ఉధ్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై గౌ. ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్ గా నిర్ణయించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుతు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తర్ణాధికారుల తో పాటు ప్రధానమైన 5 ప కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్ కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు. ఇటువంటి పొరపాటు ఇక జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి రైతులకు అందించాల్సిన సబ్సిడిలో ఎటువంటి జాప్యం లేకుండా నూరుశాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా చేసుకోగలిగితే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించుకొవడంతోపాటు ఇతర జిల్లాల్లో కూడా రైతులను ప్రోత్సహించేందకు వీలు కలుగుతుందన్నారు. అదే విధంగా 2027వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచనలు మేరకు ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి రావల్సిన సబ్సిడీలను ప్రోత్సహక విధానాన్ని అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.



## మరింత సులువుగా వరసిద్ధి వినాయకుని దర్శనం

- కాణిపాకంలో ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్ పర్యటన
- భక్తులకు కల్పించే సౌకర్యాలపై ఆర్‌జేసీ ఆరా

కాణిపాకం: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి దేవదాయ శాఖ ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. శ్రీ స్వామి వారి దేవస్థానం నందు భక్తులకు వసతి మౌలిక సదుపాయాలపై పరిశీలించిన తిరుపతి దేవదాయ శాఖ ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానము ఈవో పెంచల కిషోర్‌తో కలిసి శ్రీ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, లడ్డు పోటు, పడితరం స్టోర్, అన్నదానం, సీసీ కెమెరాల రూమ్ పరిశీలించారు. ఈవో కార్యాలయం మీటింగ్ హాలులో జిల్లాలోని వివిధ చిన్న దేవాలయాలు విచ్చేసిన ఈవోలు, అధికారులతో మౌలిక సదుపాయాలపై సమావేశం నిర్వహించి ఆలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలపై వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏసీ చిట్టెమ్మ, ఏఈఓలు కృష్ణా రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సూపర్డెంట్లు, వివిధ దేవాలయల ఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం



నెల్లూరు : చేనేత సహకార సంఘాలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీని వలన చేనేత వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నాయని ప్రభుత్వం వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు లేదా పాలక మండలి నియమించాలి అని దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర డిమాండ్ చేశారు. ఏ మేరకు నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం నారాయణరెడ్డి పేట లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడరు. జగన్ ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న వారికి ఏడాదికి 24000 ఇచ్చి ఆదుకొన్నారు కానీ ఆ పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాము. 200 యూనిట్లు విద్యుత్ GO కి పరిమితం చేయకుండా వెంటనే అమలు చేయాలి అఫ్కో చైర్మన్ ని నామినేట్ చేసి ఇంతవరకు GO ఇవ్వకపోవడం దారుణమన్నారు. చేనేత వర్గం పై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి తార్కాణం. ప్రభుత్వం తలుచుకొంటే GO ఇవ్వలేదా అని అడుగుతున్నాము . చేనేత వర్గం మద్దతుతో గెలిచిన లోకేష్ దీని పై వెంటనే స్పందించాలి . ఎన్నికల్లో GST గురించి హామీ ఇచ్చిన లోకేష్ ఇప్పటి వరకు దాని గురించి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అభివృద్ధి తో పాటు ఆకలి చావులు లేకుండా చూడవలసిన భాద్యత ప్రభుత్వానిదే కానీ అభివృద్ధి అని కొంగ జపం చేస్తున్నా ప్రభుత్వం పేదల సంక్షేమం పట్టించుకోకపోవడంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వం పై ఆశలు సన్నగిల్లుతున్నాయి అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ మాజీ ఇంచార్జీ శీతా సుధాకర్, మాస్టర్ వివర్ పడవల వెంకట శేషయ్య, చేనేత నాయకులు మధిర దయాకర్ పాల్గొన్నారు.



## కొల్లేరు కాలుష్య నివారణ చర్యలపై నివేదిక ఇవ్వండి

ఏలూరు : పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఉప్పుటేరులో కలిసే ఇరిగేషన్ డ్రైన్లు, డ్రైన్ల ద్వారా కొల్లేరులోకి వచ్చే కాలుష్యాన్ని నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు, డ్రెయిన్ల డీసిల్టింగ్ పనులపై నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావును కేంద్ర సాధికార కమిటీ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ ఆదేశించారు. కొల్లేరుపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ బృందం రెండు రోజుల పాటు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు విస్తరించిన కొల్లేరు సరస్సు సమస్యలపై అధ్యయనం చేసింది. ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో బుధవారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కొల్లేరు ప్రాంతంలో పర్యావరణం, కాలుష్యం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రహదారులు,భవనాలు, ఏలూరు నగరపాలక సంస్థ, ఆర్ డబ్ల్యూఎస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. చంద్రశేఖర్ గోయెల్ మాట్లాడుతూ కొల్లేరు 5వ కాంటూర్ పరిధిలో 47 నాన్-నోటిఫైడ్ డ్రైన్లు, కొల్లేరు 5వ కాంటూర్ అవతల 67 నోటిఫైడ్ డ్రైన్లు ఉన్నాయన్నారు. ఇవి అన్ని ఉప్పుటేరులో కలుస్తాయన్నారు. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యంగా ప్రకటించాక ముందు కొల్లేరు గ్రామాలలోని అంతర్గత రోడ్లు, గ్రామాలను కలిపే లింక్ రోడ్లు, ప్రస్తుతం వాటి నిర్వహణ, కొత్తగా నిర్మించిన, నిర్మించే రోడ్లపై ,కొల్లేరు అభయారణ్య పరిధిలో రోడ్ల నిర్మాణం, రోడ్ల నిర్వహణలపై ఉన్న సమస్యలపై నివేదిక అందించాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణమూర్తిని కమిటీ సభ్యులు ఆదేశించారు. అనంతరం ఏలూరు నగరం పారిశుద్ధ్య వ్యర్థాలు, వ్యర్థాల శుద్ధీకరణ సామర్థ్యం, కొల్లేరులో కలిసే ఏలూరు పారిశుద్ధ్య వ్యర్థాల వివరాలపై నివేదిక సమర్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్‌ను కమిటీ సభ్యులు ఆదేశించారు. ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ.. ఏలూరు నగరంలో 32 ఎంఎల్‌డీ వ్యర్థాలు విడుదల అవుతాయని, వీటిలో పారిశుద్ధ్య వ్యర్థాలు 7 ఎంఎల్‌డీ ఉంటాయన్నారు. 5 ఎంఎల్‌డీ వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్ ఏలూరులో ఉన్నదన్నారు. మరో 50 ఎంఎల్‌డీ వ్యర్థాలు శుద్ధీకరణ ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తున్నామన్నారు. మిగిలిన వ్యర్థాలు తమ్మిలేరు ద్వారా కొల్లేరులో కలుస్తున్నాయని కమిటీ సభ్యులకు తెలియజేశారు. కొల్లేరు పరిధిలో పర్యావరణం, కాలుష్య పరిస్థితులు, చేపల పెంపకానికి వినియోగించే నీరు, తాగునీటి కాలుష్యం, పరిశ్రమల ద్వారా కొల్లేరులోకి వెళ్లే వ్యర్థాల కారణంగా కలిగే కాలుష్యం, తదితర వివరాలపై సవివరమైన నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావును కమిటీ సభ్యులు ఆదేశించారు. కొల్లేరులో తాగునీరు, భూగర్భ జలాలు, డ్రైన్లలో కాలుష్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావు కమిటీకి తెలియజేశారు. కొల్లేరులో ఎన్ని రకాల చేపల పెంపకం జరుగుతుంది, కాలుష్య నీటిలో ఉత్పత్తి అయ్యే చేపల వినియోగం కారణంగా అనారోగ్య సమస్యలు, చేపల పెంపకానికి వినియోగించే రసాయనిక ఎరువులు, పురుగుమందుల వివరాలు, వాటి కారణంగా కొల్లేరులో కలిగే కాలుష్యం, తదితర విషయాలపై నివేదిక సమర్పించాలని మత్స్య శాఖాధికారులను కమిటీ సభ్యులు ఆదేశించారు. మత్యశాఖ కమిషనర్ రమాశంకర్ నాయక్ మాట్లాడుతూ.. బుడమేరు ద్వారా విజయవాడ నగరంలోని వ్యర్థాలు కొల్లేరులో కలుస్తున్నాయని వివరించారు. తాము కోరిన సమాచారాన్ని ఆయా శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ ద్వారా త్వరితగతిన పంపాలని కమిటీ సభ్యులు ఆదేశించారు.



## పార్కింగ్ పేరుతో అమ్మవారి భక్తులకు

# నిలువుదోపిడీ..!

- **దుర్గగుడి స్థలం కబ్జా**
- **కబ్జా స్థలంలో పార్కింగ్ దందా**
- **రోడ్లపైనే పార్కింగ్ చేయిస్తూ వసూళ్లు**
- **పట్టించుకోని పోలీసులు, కార్పొరేషన్, దుర్గగుడి అధికారులు**

టీపీఎన్, కరస్పాండెంట్, విజయవాడ : దుర్గగుడికి వచ్చే భక్తులు దోపిడీకి గురువుతున్నారు. పార్కింగ్ కోసం కాంట్రాక్టు పాడుతున్న వ్యక్తులు ఏకంగా రోడ్డును కూడా ఆక్రమించేశారు. దర్జాగా రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయించి డబ్బులు వసూలు చేస్తున్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నారేంటని అడిగిన భక్తులపై కాంట్రాక్టు సిబ్బంది దాడులకు తెగబడుతున్నారు. ఇక స్థానికంగా వన్ టౌన్ లో పని ఉండి వచ్చిన వారి దగ్గర నుంచి ముక్కుపండి మరీ వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా దుర్గగుడి, కార్పోరేషన్, పోలీసు అధికారులు మాత్రం పట్టించుకోక పోవడం విశేషం. రాష్ట్రంలో రెండో అతి పెద్ద ఆలయంగా దుర్గగుడి ప్రసిద్ధి. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తుంటారు. శుక్ర, శని, ఆదివారాలు అయితే ఈ భక్తుల సంఖ్య రెట్టింపు సంఖ్యలో ఉంటుంది. దుర్గగుడికి వచ్చే భక్తుల కోసం రాజగోపురం మార్గంలో పార్కింగ్ , ఘాట్ రోడ్డు పై ఓంకారం వద్ద మరో పార్కింగ్ ను దుర్గగుడి అధికారులు కేటాయించారు. దీనికి ప్రైవేటు వ్యక్తుల పాట పాడుకుని నిర్వహిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది.. కానీ దుర్గగుడి కింద రథం సెంటర్ దగ్గర ఉన్న రోడ్డును కూడా పార్కింగ్ కాంట్రాక్టర్లు ఆక్రమించేశారు. రోడ్డుకు ఇరువైపులా కారు పార్కింగ్ చేయించి.. దర్జాగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదేమని అడిగితే.. ఇది కూడా దుర్గగుడి పార్కింగ్ అని దబాయిస్తున్నారు. ఇక విజయవాడ వన్ టౌన్ అంటనే హోల్ సేల్ మార్కెట్ కు పెట్టింది పేరు.. దీంతో వివిధ ప్రాంతాల నుంచి కొనుగోలు కోసం ఇక్కడకు వస్తారు. వారితో కూడా ఇక్కడే కార్లు పార్కింగ్ చేయించి, డబ్బులు రెట్టింపు లో వసూలు చేస్తున్నారు. ఇక కారులో కుటుంబ సభ్యులు, పిల్లలు ఎక్కేందుకు ఆ ప్రాంతంలో ఎవరైనా కారు ఆపినా.. కూడా వీరికి పార్కింగ్ ఫీజు కట్టాల్సిందేనంట.. లేదంటే.. అసలు అక్కడ కారు ఆపకుండా ఎక్కడో దూరాన పెట్టుకుంటే.. వృద్ధులు,పిల్లలు అక్కడి వరకు వెళ్లి ఎక్కాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. మేం చెప్పినంత కట్టాకే నీ వాహనం ఇక్కడి నుంచి కదులుతుందని భక్తులను బెదిరిస్తున్నారు. ఎవరైనా అదేమిటని అడిగితే.. నీకు దిక్కున్నచోట చెప్పుకో. కారు పార్కింగ్ ఫీజు కట్టండి.. లేదా ఎవరికైనా చెప్పుకోండి అని దాడికి యత్నిస్తున్నారు. దీనిపై అనేక సార్లు పిర్యాదులు చేసినా.. దుర్గగుడి అధికారులు, పోలీసులు, కార్పోరేషన్ అధికారులు పట్టించుకోవడంలేదు. అసలు బ్యారేజీ నుంచి బస్టాండ్ వైపుకు వెళ్లే ప్రధాన దారిలో పార్కింగ్ కు ఎలా అనుమతి ఇచ్చారో సంబంధిత అదికారులే చెప్పాలి.. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోక పోవడంతో.. వారి ఆగడాలను ప్రజలే ఫోన్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. అందులో కూడా మీ ఇష్టం వచ్చినవాళ్లకు చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నా.. అధికారులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దుర్గగుడికి వచ్చేవారు, వ్యాపారాల నిమిత్తం వన్ టౌన్ కు వచ్చే వారు పార్కింగ్ ఫీజు పేరుతో దోపీడికీ గురి అవుతున్నారు. ఇటు దుర్గగుడి పార్కింగ్ కాంట్రాక్టర్లు, అటు కార్పోరేషన్ స్థలాల్లో పార్కింగ్ కాంట్రాక్టర్లు కలిసి ప్రజలను దోచుకుంటున్నా.. వారి ఆగడాలను ఆపే అధికారులే కరువయ్యారు. ఎవరైనా అదేమిటని అడిగితే చాలు.. మొత్తం సిబ్బంది అంతా కలిసి పోయి ఆ వ్యక్తిపైకి దాడికి తెగబడుతున్నారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా... చోద్యం చూస్తున్న అదికారుల తీరు కారణంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికైనా ఇటువంటి దోపీడీకి, ఆగడాలకు ఫుల్ స్టాప్ పెట్టేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.





### హనుమంత వాహనంపై విహరించిన

## శ్రీ సుందరరాజస్వామి వారు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు రెండవ రోజు వైభవంగా సాగాయి. ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య స్వామి వారికి కళ్యాణోత్సవం చేపట్టారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం చేశారు.ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.45 నుంచి 6.15 గంటల మధ్య ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల మధ్య హనుమంత వాహనంపై నాలుగు మాడ వీధుల్లో స్వామివారు విహరించారు. జూన్ 19న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 7 నుంచి 8.30 గంటల మధ్య గరుడ వాహనంపై స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింధ్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ కె.చలపతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కొల్లేరులో పర్యటించనున్న సుప్రీం సాధికారిత కమిటీ

• పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్

ఏలూరు: కొల్లేరులో వాస్తవ పరిస్థితులు పరిశీలించేందుకు సుప్రీం కోర్టు నియమించిన సాధికారత కమిటీ ఈ నెల 17, 18 తేదీల్లో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సాధికారత కమిటీ రానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాసరావు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ.. మానవీయ కోణంలో కొల్లేరులో ఎన్ని నివాసిత ప్రాంతాలు ఉన్నాయి, జిరాయితీ భూములు, డి.ఫారం పట్టా భూములు ఏమున్నాయి, 2006 సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఎలా అమలు చేశారనే అంశాలను కమిటీ పరిశీలించనున్నదన్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలను ఎమ్మెల్యేలతో కలిసి ముందుగా క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. 2 రోజుల పర్యటన అనంతరం 19వ తేదీన ఏలూరు కలెక్టరేట్‌లో జరిగే సమావేశంలో సాధికారత కమిటీ కొల్లేరు సమస్యలపై వినతులను స్వీకరిస్తుందన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కొల్లేరులో వందల సంవత్సరాల నుంచి నివసిస్తున్న ప్రజలు వారి అవసరాలు, సమస్యలు, జిరాయితీ భూముల సమస్యల పరిశీలన కోసం సుప్రీం సాధికారత కమిటీ జిల్లాలో పర్యటించనున్నదన్నారు. కొల్లేరులో వాస్తవ పరిస్థితులు పరిశీలించి 3 నెలల్లో నివేదిక సమర్పించాలని కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. దానిలో భాగంగానే సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరపున, కొంతమంది ప్రైవేట్ రైతులు కూడా అర్జీని పెట్టుకున్నారన్నారు. ఈ పర్యటనలో ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, డీఎఫ్ఓ (వైల్డ్ లైఫ్) బి. విజయ, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన మరో లంచావతారం..

